శ్రీకృష్ణ.

శ్రీ హరిశతకము.

ఇది

విశాఖపట్టణ మండలాంతర సుప్రసిద్ధ బొబ్బిలి
పురవర వాస్తవ్యులగు

చిలకమర్తి వేంకటరామాచార్యునిచే

రచియింపఁబడి ప్రకటింపఁబడియె.

మొదటి కూర్పు 500 ప్రతులు.

కాకినాడ స్కేప్ అండ్ కో., ముద్రాక్షరశాల
ముద్రితము.

1919.

కాపీరైట్ రిజిష్టర్డు.]

[దీనివెల 4 అణాలు.

[illegible]

శ్రీహరిశతకము.

ఉ॥ శ్రీలలి[illegible] ♦ [illegible] చిత్త[illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ముని[illegible] ♦ [illegible] ములం [illegible]
[illegible] బోధిమమున్న వ ♦ [illegible]! [illegible]
పాలక ! శ్రీహరీ ! [illegible] ! కృపాకరీ ! ! 1

చ॥ కలుములకిల్లు శ్రీపురుష ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
పలుకును శ్రీహరీ ! [illegible] ♦ [illegible] ! కృపాకరీ ! 2

ఉ॥ [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] మహానుభా[illegible] ♦ [illegible]
పావన శ్రీహరీ! 3

చ॥ [illegible] ♦ [illegible] సంస్మరించి [illegible]
[illegible] ♦ [illegible] చి[illegible]
హరిశతకం[illegible] ♦ [illegible]
వరగు శ్రీహరీ! 4

చ॥ [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] శ్రీహరీ! 5

చ॥ కుకవులు [illegible] ♦ [illegible] వేడుక [illegible]
సుకవులు [illegible] ♦ [illegible]
పకముల భంగి మించిని వె ♦ సం గొనుచుందురు గాన దుష్ట[illegible]

మత్స్యాదిదేవతాభ్యో నమః.

శ్రీహరిశతకము.

ఉ॥ శ్రీలలిఁ జెందు పొట్టలిపు ♦ నీవరమందుఁ జెలంగు దివ్యదే
వాలయమందు శ్రీరమణి ♦ వైనను రుక్మిణి సత్యభామయుం గో
జాల ముదంబు తోడ నిజ ♦ సన్నిధిఁ బొన్నుములం భజించు భ
క్తాళిని బ్రోచుచున్న వర ♦ దా! నను దాసునిఁ బ్రోవు వేంకటే
పాలక! శ్రీహరీ! లసదపారసుధాలహరీ! కృపాఝరీ!! 1

చ॥ కలుముల కల్కి శ్రీపురుషు ♦ కాంచిని విశ్వము నేలు తండ్రి వా
క్కులను నుతింపఁ జాలని యు ♦ కుంతత్త్వభవ మూను చేవియా
జలనిధికన్యకామణికి ♦ సాగిలి మ్రొక్కి నుతింతు నిమ్ముగా
వలమును శ్రీహరీ! లసద ♦ పారసుధాలహరీ! కృపాఝరీ! 2

ఉ॥ శ్రీవరకన్యకానుతవి ♦ ధి ప్రియదాదినిజాంఘ్రిలేశసం
భావయితృప్రసాదితస ♦ మస్తకళా వరవైభవున్ హయ
గ్రీవు మహానుభావు నినుఁ ♦ గీర్తనచేతు పవిత్రశుద్ధ
పావన శ్రీహరీ! 3

చ॥ గురువుగు నుత్తరార్యులనుఁ ♦ గొల్చి యతీంద్రుని సంస్మరించి పై
నిరవుగఁ బూర్వదేశికుల ♦ నెల్ల భజించియు భక్తిఁ బొంది శ్రీ
హరిశతకంబు నీకిదె స ♦ మర్పణచేసెదఁ జిత్తగింపుమా
వరగుణ శ్రీహరీ! 4

చ॥ స్ఫురదురు సీసపాత్రికుల ♦ భూషణ భావ్యవిచారగుణ్య సు
స్థిరమతి విద్య నేర్పిన సు ♦ ధీవరు శ్రీపదపూర్వ వేంకటే
శ్వరగురు గౌతమాన్వయ వి ♦ భాకరు భక్తి భజింతు స్వాంతనా
భరణుని శ్రీహరీ! 5

చ॥ కుకవులు కాకులట్లు గయి ♦ కొందురు వేడుక దోషలేశముల్
సుకవులు నీరమున్ విడిచి ♦ సొంపుగఁ బాలను దీయు రాజహం
సకముల భంగి మంచిని వె ♦ సం గొనుచుందురు గాన దుష్టజా

శ్రీహరిశతకము.

తిరిగఁ గడుప్రీతి భక్తుని సు ♦ క్షేమణి గాలికి జోతసేతు సే
వకనుత శ్రీహరీ!

ఉ॥ శ్రీజగదీశ సర్వవిద ♦ చిన్మయ మంగళదివ్యదేహ యి
చ్ఛాజనితప్రియాఘజల ♦ జాతభవాండపరంపరాపరి
భ్రాజితనైజతేజ! శుభ ♦ సౌఖ్యవిధాయకదివ్యపాదసే
వా జయ శ్రీహరీ! 7

ఉ॥ కాలసునేంద్ర నీలమణి ♦ ఖండవిభాపరిమండితాంగ! స
త్ప్యాలలనావిధర్మ్యతన ♦ యాపరిపూర్ణమనోజ్ఞభృంగ! యు
త్తాలనిజస్వరోపరిని ♦ తాంతవిరాజితసత్ప్రతంగ! గో
పాలక! శ్రీహరీ! 8

ఉ॥ పత్యవరోపిభూష! నత ♦ సాధుజనావనసాభిలాష! సం
స్తుత్యయశోవిశేష! పద ♦ తోయరుహోద్ధరదోవిశేష! సాం
గత్యవిధూతదోషముని ♦ గౌతమయోష! భరింపుమయ్య నన్
వాత్యుని శ్రీహరీ! 9

ఉ॥ హారిమహాత్మహారమకు ♦ టాంగద కౌస్తుభ హేమసూత్రమం
జీరవరాంగుళీయక వి ♦ శేషముఖాఖిలభూషణప్రభా
పూరితసర్వదిగ్వలయ! ♦ పూర్వసుపర్వనిషూదనక్రియా
భారవహా మహాగరుడ ♦ వాహ శుభావహ ప్రేమఁబ్రోవు నీ
భారము శ్రీహరీ! 10

ఉ॥ తారశతారచందన సు ♦ ధాకరకాశమరాళచారుక
ర్పూరసమానకీర్తిపరి ♦ పూరిత సర్వదిగంతరాళ! యి
చ్ఛారచితారవింద హిత ♦ చండమరీచివిరాజమాన పం
కేరుహసంభవాండపరి ♦ గేయమహాద్భుత! లీలఁబ్రోవు మ
మ్మారఁగ శ్రీహరీ! 11

ఉ॥ శ్రీకర పాంచజన్యధర ♦ దుష్టరిపువ్రజమారణక్రియా
భీకర చక్రహస్తచల ♦ చిన్ముఖ సర్వసురప్రశస్త చా

విరాకరనర్విరుతిప్ర ♦ మేఘమనోహరాంగ నిస్త్రస్త్ర
కర! శ్రీహరీ! 12

ఉ॥ క్షీరసముద్రగేహ సుర ♦ కిన్నర సన్నుతనిత్యమంగళా
కారగుణప్రవాహ హరి ♦ దానవభీసమూహ పాపనా
శ్నకరధరేంద్రనీలకమ ♦ నీయమనోహరదివ్యదేహ సం
వారము శ్రీహరీ! 13

శా॥ శంకరశాంకరీహృదయ ♦ సంస్థితనామ సుపాంచజన్య గం
భీంకృతిరావపూర్వకపి ♦ భూషణశార్ఙ్గ ధనుష్టకారలస
ట్టంకృతి నాదజయిష్ణురాగ ♦ హృద్యహృదంగదనీయ రాగ నా
పంకజ శ్రీహరీ! 14

ఉ॥ క్షీరసముద్రశాయి నిజ ♦ సేవకలోకఫలప్రదాయి శృం
గారకలోకనాథ బల ♦ దర్పవినాశక నిత్యవైభవలో
దారపతంగయాయి ఘన ♦ తాపవిమోక్షవిధాయి బ్రోవరా
వా? రహి శ్రీహరీ! 15

ఉ॥ మేరునగేంద్రధీర రిపు ♦ భేదురగర్వః దార వార్ధిగం
భీర రణాంతశూర సమ ♦ వృత్తభుజాగ్రశోభితహేమ
యూర మొరాలకింప దయ ♦ యో! యొవరింకను గిక్కడున్న వా
వారక శ్రీహరీ! 16

చ॥ దరఘనచక్రకార్ముక గ ♦ దా ప్రముఖాయుధధారివై సమ
ద్గరుడభుజంగ సైన్యపము ♦ ఖ ప్రకృతిప్రసిద్ధముక్త సేవకో
త్కరముల నేలుచున్న పర ♦ దా! బిరుదా? ననుబ్రోవకుండ స
త్వరమున శ్రీహరీ! 17

చ॥ హలకులిశాంకుశాబ్జధను ♦ రాదిమహోత్తరభాగ్యరేఖికా
లలితభవత్పదాబ్జయుగ ♦ శోభన నాదు మనంబు నిల్పి ని
చ్చలు భజియించుచుంటిని ప్రి ♦ సన్నుడవై కృపసేయుమంటి నిన్
బలుమరు శ్రీహరీ! 18

ఉ॥ ఓ! వటపత్రశాయి సుమ ♦ హోన్నతదివ్యభోగేందిరియాయి యో
సేవకముక్తిదాయి భవ ♦ సింధు నిమగ్నుని దుర్నివారదుః
ఖాపిలమానసున్ నను ద ♦ యామతిఁ బ్రోవ వివేల దివ్యసం
భావిత శ్రీహరీ॥ 19

ఉ॥ జ్యోతిర నేకరూపశశి ♦ సూర్యబుధధ్రువశుక్రతారకా
జ్యోతిహరిన్మణిద్యుతిపి ♦ శేషితకాచఘటీవియద్భట
ద్యోతితవిశ్వసౌధము మ ♦ హోన్నతిఁ జేసిన తండ్రి బ్రోవరా 0
వా? రహి శ్రీహరీ! 2

ఉ॥ హేయవిమోహ విస్ఫురద ♦ నేకమహాగుణరత్నహార నా
రాయణ భక్తరక్షణప ♦ రాయణ దీనశరణ్య యిష్టసం
ధాయక లోకనాయక మ ♦ నః కమలంబున నిల్పుమయ్య నన్
బాయక శ్రీహరీ ! 21

ఉ॥ కలుముల నిచ్చు పాల్కడలి ♦ కన్నియవెల్గునురంబువాఁడ మేల్
వలపులరాయని౦ గనిన ♦ వన్నెలమేటిబిడారుపోడ యా
చిలువల నేనిపాన్పున వ ♦ సించెడునోసుడివాలుకాఁడ బల్
వలతివి శ్రీహరీ ! 22

ఉ॥ శ్రీమదనంతశోభన వి ♦ శేషగుణాభరణా రణాంగణో
ద్దామబలాతిశౌర్యఘన ♦ దానవసంహరణా ఫణాధర
వ్యోమచరాదివందితప ♦ యోజ్వలసచ్చరణా యటంచు నా
నాములు శ్రీహరీ! 23

ఉ॥ హాటకశైలధీర మహా ♦ దష్ఠిగభీర హతాసురా జగ
న్నాటకసూత్రధార కద ♦ నస్థలశూర నతామరా సము
త్పాటితదుర్విచార నిజ ♦ భక్తుని దీనుని నన్ను బ్రోవవే
పాటుడి శ్రీహరీ॥ 24

ఉ॥ కావ్యగిరీశవాక్పతిసు ♦ రపభుముఖ్యశిరఃకిరీటదే
దీప్యదనేకరత్నవర ♦ దీధితిదీపితపాదపద్మ! సా

యాప్యమొసంగి వేగ ననుఁ ♦ బ్రోవు ప్రసన్నుఁడ వైతి; నిదె నా
ప్రాప్యము శ్రీహరీ! 25

ఉ॥ హాటకదివ్యచేల మృదు ♦ కోర్పుసనస్థనదత్కచేల ని
ష్పాటితపాపశైల పరి ♦ పాలితతాపసభక్తజాల రే
నాటికి నన్నుఁ బ్రోవవు ♦ దినదినవేటికిఁ బాడుచుంటి నీ
పాటలు శ్రీహరీ! 26

చ॥ నిగమశిఖోపపాదితవి ♦ నిర్మలశాంతగభీరవిక్రమా
నగసమధైర్యతాదిగుణ ♦ నావ్రిపిలోకితసర్వలోక ప
న్నగమృదుభవ్యతల్పశయ ♦ నా! నినుఁ గోరి భజింతు రాత్రియుం
బగలును శ్రీహరీ! 27

చ॥ అమితగభీరనిర్మలజ ♦ లాకరమధ్యభవాంశుమత్కర
క్రమపరిఫుల్లపద్మదళ ♦ రాజవిరాజివిశాలనేత్ర! నీ
లమణిమరీచిజాలపరి ♦ లాలితకోమలదివ్యగాత్ర! దే
వమహిత శ్రీహరీ! 28

ఉ॥ పంకజగర్భశంకరద ♦ వస్తుతి ముఖ్య సమస్తదేవతల్
కింకరవృత్తి నిన్ గొలువఁ ♦ గేవల సర్వజగన్నియంతవై
పొంకముగాఁగ నేలెడి ప్ర ♦ భూ! ననుఁ బ్రోవుము; బాపవయ్య దు
ష్పంకము; శ్రీహరీ! 29

ఉ॥ నమ్మినవాఁడ నమ్మనుది ♦ నంబును నీమృదుపాదపంకజా
తమ్ములు, కమ్మవిల్తుని మ ♦ దం బడగింగడి మేటిదివ్యరూ
పమ్ము గలట్టివాఁడ! పెర ♦ వానిఁగఁ జూడక బాపు నాదు పా
పమ్ములు శ్రీహరీ! 30

చ॥ భువి ననునుంచెదో, మఱి న ♦ భోగతి నుంచెదొ, లేక దుర్గతిన్
దవులఁగ జూచెదో, నరక ♦ దైత్యవిమర్దన యెట్లులైన నీ
నవజలజోపమానచర ♦ ణస్మరణాదగణంబొసంగుమా
భవనుత! శ్రీహరీ! 31

చ॥ దయయును సత్యమున్ శుచి త ♦ దానము ధర్మము స్నానసంధ్యలె
ల్లియును నెఱుంగఁజేసిన; వ ♦ నెల్లను బెక్కులు పాపకార్యముల్;
నియమవిహీను నన్నుఁ గని ♦ నీవు తరింపఁగఁ జేయరాదె యో
భయహర! శ్రీహరీ! 32

ఉ॥ కల్లలు చూడఁగాఁ బ్రకృతి ♦ కల్పితము ల్భువి నున్న బాంధవుల్
తల్లియుఁ దండ్రియున్ గురువు ♦ దైవము సర్వము నీవయంచు వే
రొల్లక నిన్ ద్రిశుద్ధిగను ♦ నుల్లమునందు భజింతు నో జగ
ద్వల్లభ! శ్రీహరీ! 33

ఉ॥ చంచలమానసుండను ర ♦ సాలధనుర్ధరముక్తసాయకో
దంచితపాపవేగవిప ♦ శాత్ముఁడఁ బాపిని వేగఁ బ్రోవు మో
కాంచనచేల! నీదు పద ♦ కంజములే శరణంబు విద్విష
ద్వంచక శ్రీహరీ! 34

ఉ॥ చిక్కితి నీ భవాంబునిధిఁ ♦ జేసితి నేరక పెక్కు నేరముల్
స్రుక్కితి చిత్తగాత్రభవ ♦ యోఘభయంకరదుర్గదాహతిన్
మ్రొక్కితి దిక్కులేని ననుఁ ♦ బ్రోవు మటంచును వేగరాదె నా
ప్రక్కకు శ్రీహరీ! 35

ఉ॥ ఎందుల కేగినాఁడ విఁక ♦ నేటికి వేగమె ప్రోవరావు నీ
వెందులనుండి వచ్చి మఱి ♦ యెప్పుడు ప్రోచెదవో యటంచు జా
డం బరిజేర్చ నన్నటికిఁ ♦ దండ్రి దయారహితత్వ మేమి ప్రో
వందగు శ్రీహరీ! 36

చ॥ పదనగు కాల మియ్యదియె ♦ భక్తి నశక్తి విరక్తిఁ బ్రోవ ని
య్యదనిది యేగినన్ భవమ ♦ హార్ణవమందు బుడుంగుమందు నా
రొద నుడుకూర్చి ప్రోవు జగ ♦ దేకశరణ్య! భవత్పదాబ్జముల్
వదలను శ్రీహరీ? 37

ఉ॥ సంధులగొందులన్ జనక ♦ సర్వములోపల నిండియుందువం
చందురు మొఱపెట్టినఁ గ ♦ టా! దరిరావు మొఱాలకింప వే

మంచుర యేమి సేయుదును ♦ రా ! కమలావర దేవ ... కా
వం దరి శ్రీహరీ ! 38

ఉ॥ వాదము లాడినా ననుచు ♦ భక్తుని పై వలదింక గిన్క; ప్రి
హ్లాదక రీంద్రముఖ్యుల న ♦ నన్యశరణ్యుల నగ్రగణ్యులన్
మోదముతో డఁ బ్రోచు ... ♦ ... దతి ఘోర పాపకా
ర్యాదరు నన్నుఁ బ్రోచు ... ♦ ... ఘనత్వసం
పాదక ! శ్రీహరీ ! 39

చ॥ ఘనతరకర్మసూత్రములు ♦ గట్టిగ నన్ను బిగింప మాయచే
ననితరసాధ్యసంసృతిర ♦ థాంగము నెక్కి భ్రమించుచుంటి ని
ప్పని కిది యాది యంత మని ♦ పల్కఁగ రా దెటు బ్రోచెదో శతా
వనరత ! శ్రీహరీ ! 40

ఉ॥ నీవలనన్ జగంబులు జ ♦ నించి క్రమంబుగఁ బోషితంబులై
యావల నీదులో నడఁగు ♦ నం చెఱిఁగించెడి వేదవాక్యముల్,
నీవనిఁ గ... వీవని చ ♦ లింపని భక్తిని గొల్చుచుంటి నో
పావన శ్రీహరీ ! 41

ఉ॥ ఇందుల నందులన్ మఱియు ♦ నెక్కడఁ జూచినఁ గాని తప్ప కీ
వుందు వటంచుఁ జెప్పు శ్రుతి ♦ సూక్తులు నెమ్మది నమ్మినాఁడ నీ
వెందుల నున్నవాఁడ, విఁక ♦ నేఁటికి నాదరి రా వయో ! మరు
ద్వందిత శ్రీహరీ ! 42

చ॥ అనలవృతేంధనాంతరము ♦ నందుఁ జరించెడి కీటమట్టులన్
జననమృతిప్రవాహముల ♦ సందున ముస్గుచుఁ బోవ నారితే
కను వగఁ గుందుచుంటి నను ♦ గ్రక్కున దారికిఁ దియనయ్య పా
వనగుణ శ్రీహరీ ! 43

ఉ॥ తారలు సూర్యచంద్రులు మొ ♦ దల్గల కాంతివిశిష్టవస్తువుల్
ధారుణి సర్వజంతువను ♦ ధారుహ ముఖ్యపదార్థజాలముల్

తీరుగ సృష్టిచేసిన వి ♦ ధిం దగఁ జొక్కి-లిఁ గన్నతండ్రి కై
వారము శ్రీహరీ! 44

చ॥ అణువునకన్న చిన్నయణు ♦ వై మఱి స్థూలముకన్న స్థూలమై
ఫణిశయనా! సమస్తమగు ♦ పద్మభవాండమునందు నిండు నిన్
గణుతియొనర్ప నెవ్వరికిఁ ♦ గాదన నెవ్వఁడ నేను నీకిదే
ప్రణతులు శ్రీహరీ! 45

ఉ॥ కందుకముల్ చమత్కృ ♦ తిగ గాంచి వానిఁ దెగిరించునట్టియా
చందముగా సమంచజ ♦ జపద్మభవాండ పరంపరల్ సదా
నందమెలర్ప నాడెదు జ ♦ నార్దన! నిన్ను నెఱుంగ శక్తులే
పందలు శ్రీహరీ! 46

ఉ॥ మందిరసౌధరత్నమణి ♦ మండితహాటకభూషణాంబర
స్యందనఘోటకద్విరద ♦ సద్భటకోటుల నొప్పు భూమిసం
క్రందనులం గనుంగొనిన ♦ కన్నులపండువు సేయుచుండు నీ
యందు మనంతవైభవము ♦ నారసిచూడఁగఁ జాలు నే కనుల్
పందలు శ్రీహరీ! 47

చ॥ పటుతరసూత్రమందు మణి ♦ పఙ్క్తి ముకీతిని నీదుమేన లం
పటితము లౌచు జారక స ♦ మస్తపయోరుహజాండభాండముల్
పటుగతి వెల్గుచుండెనఁట ♦ భావనసేయ వశంబె యీభవ
ద్భటునకు శ్రీహరీ! 48

చ॥ కలశపయోధిరాజమణి ♦ కన్యక కల్మల నిచ్చుధన్య నిన్
వలచిన భార్య, పేర్వడిన ♦ బ్రహ్మకుమారుఁడు సృష్టికర్త, కే
వలభవదాజ్ఞ సర్వమును ♦ వర్తిలు, నీవిభవం బమేయ, ము
జ్వలగుణ! శ్రీహరీ! 49

ఉ॥ ఎక్కడఁ జూడ నీవిభవ ♦ మే మఱి యెక్కడ నీదులీలలే
యెక్కడ విన్న నీదుకథ ♦ లే యెటఁ గన్నను నీదుమూర్తులే

యొక్కఁడఁ జూడ నీమహిమ ♦ మే గనుపించు బరాక్రమంబదె
ఘక్కని శ్రీహరీ ! 50

ఉ॥ ముద్దుమొగంబుఁ జూడ నవ ♦ మోహనవేషముఁ జూడ ముద్దని
నిద్దపుఁజెక్కుటద్దములు ♦ నీలజాలఁగన్న ముద్దని
నుద్దులుగన్న ముద్దు నినుఁ ♦ జూచెడు భాగ్యము నాకు మాన్పఁగా
వద్దుర శ్రీహరీ ! 51

చ॥ మనములు మోద మొందఁగను ♦ మాటికిఁ జేయును నీదు నామకీ
ర్తనముల దుర్విచారభవ ♦ తాపనికారతమోబలాన్వికృం
తనములు నారదప్రకట ♦ తత్త్వపుమార్గక మైన్వ కావలం
బనములు శ్రీహరీ ! 52

చ॥ వృజినలతావితానముఁగ ♦ ద్దక్క కరక్కునఁ గోయఁ గత్తియ
ల్లజమున కింకరాళుల చ ♦ లల్ బది మోదఁగ నుక్కునుత్తము
క్తజలజనేత్రి లీలకయి ♦ గెల్లలు నందగు పూలగుత్తిన
భజనము శ్రీహరీ ! 53

చ॥ మధురరసాలమాతరస ♦ మంజులసత్కదళీఫలంబులన్
మధునవనీతదుగ్ధపర ♦ మాన్నపదార్థము లొల్లఁడయ్య మ
స్మృథజనకా భవన్మధుర ♦ నామమునుఁగొను వాఁడు, నీదు దు
ర్వ్యథలను శ్రీహరీ ! 54

ఉ॥ సత్వములం దపాకృకత ♦ సాధుజనావనమున్ జగన్నియం
తృత్వముఁ గల్గివెల్గు జగ ♦ దేకశరణ్య మహానుభావ నా
సాత్వికదైవమా! నిను వె ♦ సన్ మది నమ్మినవాఁడు పొందు ది
వ్యత్వము శ్రీహరీ ! 55

ఉ॥ నీకృపతోడఁజాలని వసే ♦ కము లున్నవి, యేల ప్రాకృతా
నేకపదార్థజాలములు? ♦ దేవ ! నిరంతరదివ్యమంగళ
ప్రాకటదేహ! సద్గుణవి ♦ భాసితు నెట్లు నుతింతు శతు ప్రభా
భాకర శ్రీహరీ ! 56

చ॥ విసువక జంతు వెంతనుభ ◆ వించిన తీఱని పాపరాసులన్
గసి నుసఁగంగ నీమధుర ◆ నామసుధారసపానసంతతా
భ్యసనము ముఖ్యసాధనము ◆ భక్తుల కెల్లను ముక్తిదాయియౌ
వసుధను శ్రీహరీ! 57

చ॥ మమతనువీడి చేతనుఁడ ◆ మానుషసద్గుణరూపసంపదా
దిమహితు నిన్ను రక్షకుని ◆ దేవునిగాఁగ నెఱింగి భక్తిపై
క్రమముగ సత్ప్రసన్నుఁడయి ◆ కాలముఁ బుచ్చినపైని ముక్తి య
బ్రిమె గన శ్రీహరీ! 58

ఉ॥ శేషివినీవు నీకొక వి ◆ శేషణమై తగు విశ్వమంతయున్
శేషమటన్న బుద్ధి మది ◆ నిల్పి భజించు మహానుభావు లే
దోషము లేక కంజహితు ◆ త్రోవఁ దరింతురు గాదె యేల వే
భాషలు శ్రీహరీ! 59

చ॥ గురుతరమీనరాట్కమఠ ◆ కోలనృకేసరివర్ణిధారుణీ
సురరఘురామరామహలి ◆ సోదరబుద్ధసుకల్కిమూర్తులన్
ధర నుదయించి మేలయిన ◆ ధర్మము నిల్పినవాఁడ వాపరా
త్పరుఁడవు శ్రీహరీ! 60

ఉ॥ సోమకనామరాత్రిచర ◆ చోరుఁడు బమ్మను గన్ను బ్రామి నా
ప్రామినుకుల్ హరింప నని ◆ వార్యగతిన్ ఘనమీనమూర్తివై
వే మనుజాశనుం గెడపి ◆ వేదములన్ విధి కిచ్చినట్టి మా
స్వామివి శ్రీహరీ! 61

ఉ॥ వేడుక మంథరం బుదధిఁ ◆ బెట్టి సుధార్థము దేవదానవుల్
వీడక ద్రచ్చువేళ పృథి ◆ వీధర మబ్ధి మునుంగునంతలోఁ
గాఁడఁగనీక దానిసరి ◆ గాఁ బయికెత్తిన కూర్మరూప! కా
పాడుము శ్రీహరీ! 62

చ॥ రభస మెలర్పనాదిని ధ ◆ రాస్థలిఁ జాపఁగఁ జుట్టి క్రింద న
య్యిభములు బార నేలఁగొని ◆ యేగెడు దుష్టహిరణ్యనేత్రు నా

ఋభువిభు శాత్రవున్ దునిమి ♦ పృథ్విని బ్రోచినయట్టి మాకిటి
ప్రభువర శ్రీహరీ! 63

చ॥ వటువటు వాఁగఁబోక యిట ♦ బాలక! శ్రీహరిఁ జూపుమంచుఁ దెం
గటఁ గల యక్కకంబమును ♦ గాలను దన్న నృసింహమూర్తివై
తటుకున వచ్చి దానవు మ ♦ దం బడఁ జీల్చి బాలు నేలవే?
పటుగతి శ్రీహరీ! 64

చ॥ బలరిపుఁదోలి యబ్బలి జ ♦ వంబున స్వర్గము నాక్రమించి పి
చ్చలవిడి యజ్ఞదీక్షఁగొనఁ ♦ జయ్యన నేగి పదత్రయంబు భూ
తలమును గోరి విశ్వము బ ♦ దత్రయిఁ గొల్చిన పొట్టితండ్రి! ని
వలతివె? శ్రీహరీ! 65

చ॥ పరశువుఁజేతఁబట్ట బల ♦ వన్మదదుష్టనృపాలముఖ్య కో
త్కరములు దెప్పదేగ వసు ♦ దాస్థలి నిర్వదియొక్కసార్లెం
పటఁ దెగఁగొట్టి రక్తమున ♦ వాదటఁ బైతృకతర్పణంబు సు
స్థిరగతిఁ జేసినట్టి యల ♦ శ్రీభృగురాముఁడ వీవెకావె? య
ప్పరుఁడవు శ్రీహరీ! 66

చ॥ రవికులమందుఁబుట్టి గిరి ♦ రాజసుతాశుభు విల్లుఁద్రుంచి య
ద్దివి సురదుందుభిధ్వనులు ♦ దిక్కులు పిక్కటిలంగ జానకి
కువలయనేత్రిఁగూడి రణ ♦ కోవిద రావణముఖ్యరాక్షస
ప్రవరులఁ జంపి దేవగణ ♦ రక్షణఁజేసిన రామమూర్తివో
భవనుత! శ్రీహరీ! 67

చ॥ ద్వివిదకపిప్రలంబముష్టి ♦ దేవవిరోధులనెల్లఁ ద్రుంచి యు
ద్ధవముఖమిత్రకోటికి ము ♦ దం బొనరింపుచుఁ దీర్థయాత్రలం
దవిలి చరించు శేషబల ♦ ధాముఁడు రాముఁడ వీవెకావె పద్మసం
భవనుత! శ్రీహరీ! 68

చ॥ ఇల యదువంశమందు జని ♦ యించి మదించిన భూరినిత్యదో
ర్బలులను గ్రూరకంస శిశు ♦ పాలముఖాఖిల పాపకర్మలన్

గలన వధించి నిష్ఠురని ♦ కాయము నేలిన కృష్ణ బ్రోవుమా
బలయుత శ్రీహరీ ! 69

చ॥ చెలులనుశీలతాదుల న ♦ జేయుఁలు రక్కసు లంచు నెంచి త
ల్లులనల నెల్ల దుర్వ్యపయ ♦ లంపట కానటు భంగపెట్టి పా
పుల నలరాక్షసాధముల ♦ బుద్ధుఁడవై నడిఁ జంపితీవె దో
ర్బలమున శ్రీహరీ ! 70

చ॥ యవనులు ముష్కరుల్ కలియు ♦ గాంతిమునందు ద్విజప్రజాపరా
భవరతులైన వారఁగని ♦ వారువమెక్కుచుఁ గత్తిఁబట్టి బల్
జవమునఁ బాపులన్ దునిమి ♦ సాధులఁ బ్రోచెదు కల్కివీవె యో
భవనుత శ్రీహరీ ! 71

ఉ॥ పాతకులైన కౌరవులు ♦ పట్టి పటంబులు విప్పనప్పు డ
య్యాతతశోకవేగజని ♦ తాంబుకణంబులు కంటఁ గారఁ "గృ
ష్ణా ! తరిరావె ? ప్రోవు" మనఁ ♦ జక్కని కోకలు కృష్ణకిచ్చి తా
బాతిగ శ్రీహరీ ! 72

చ॥ ఫణిరిపు ముఖ్యనైజ పరి ♦ వారము వెన్కొన దారి దేవతా
గణముల ఘూంటికప్రజల ♦ గర్జనమేదురభూరిభేరికా
ధణధణ లొప్పఁ జేరఁ జని ♦ దంతివిభున్ వడిఁ బ్రోచు నీకిదే
ప్రణతులు శ్రీహరీ ! 73

ఉ॥ దట్టినబల్ల డొక్కులను ♦ దంతుపితానము లేకయున్న నే
పట్టున నేయఁజాలితివొ ♦ పాపఁపుజూదరు లాసభాస్థలిం
బట్టి పటంబు లూడ్చ వస ♦ నంబులు ద్రౌపది కిచ్చుచున్న యా
పట్టిన శ్రీహరీ ! 74

ఉ॥ ఇచ్చిన నేమి యిచ్చెదగ ♦ హీనఫలప్రదు లన్యదేవతల్
విచ్చును దత్ప్రదత్తఫల ♦ భేదము లన్నియుఁ గొన్నినాళ్ళలో;
నిచ్చిన ముక్తి దాసులకు ♦ నీవ యొసంగవలెన్ నుతింపగా
వచ్చునె ? శ్రీహరీ ! 75

ఉ॥ ఏదినుఖంబు జీవులకు ♦ నిత్యనుసంగతి నొందు కష్టముల్
మాదయితా! కనుంగొనిన ♦ మాత్రమునన్ మతిపోయి శోకటన్
మోదెనభంగి గుండెలు గు ♦ బుల్కొనఁబట్టితి బ్రోవు నదు శ్రీ
పాదము శ్రీహరీ! 96

చ॥ మనసును బుద్ధిదేహ మన ♦ మానవ శేంద్రియముల్ సునీతివ
ర్తనమునకై ఘటించి పర ♦ తత్త్వ మెఱుంగుఁడు పొందుటంచు నీ
వనునటు లాచరింపక భ ♦ యంబరి చేతును పాపకృత్యముల్
పనివడి శ్రీహరీ! 97

ఉ॥ పాలస సంద్రమందు వట ♦ పత్రపుటంబున హాయిమీఱఁగా
బాలవిలాస మొప్పఁగను ♦ బండిన ముగ్ధలతాండ్రి యిట్టులా
భీలవిపత్తరంగభవ ♦ భీరునిఁ బ్రోవక మానుచేదె జగ
త్పాలక! శ్రీహరీ! 98

చ॥ జలజభవాండ సీమఁదమ ♦ సంబు పయిన్ విరజానదీప
స్థలిని వికుంఠమందురగ ♦ శయ్యపయిన్ సిరిబూమినీళల
ర్మ్మలిఁ జరణంబు లొత్తఁ బవ ♦ ళించి జగంబుల నేలునీవె యా
ప్వలగతి శ్రీహరీ! 99

ఉ॥ దేహము రక్తమాంసమము ♦ దిగ్మమసహ్యము చూడశల్యసం
దోహము దీనిపైని నొక ♦ తోలు వెలుంగుటఁ జేసి యేమొకో
మోహముఁ జెందుచుందు రిల ♦ మూఢులు ధీరులు నమ్మ రాత్మని
ర్వాహక శ్రీహరీ! 100

ఉ॥ పాలను ముంతువో నను న ♦ పారజలంబులలోన ముంతువో
కేలనుబట్టి తీసెదవో ♦ కిల్బిషజంతువు వీఁడటంచు నట్
మూలను ద్రోయఁజూచెదవో ♦ మూర్ఖత నిన్విడ నింక నా జగ
త్పాలక శ్రీహరీ! 101

ఉ॥ చిత్త మనన్యవృత్తిఁ దగఁ ♦ జేసిభవన్మృదుపాదపద్మముల్
హత్తఁగ జేసి నాడ మతి ♦ యన్యుల వేడను దేవ యింకనీ
చిత్తము నాదుభాగ్య మెటు ♦ చేసినఁ గోరుచునుంటి ముక్తిసం
పత్తిని శ్రీహరీ! 102

చ॥ గొటగొట దుష్కృతంబు మఱి ♦ కుక్షికలోనికి రాకమున్నె యు
ద్భటగతి వాతపిత్తములు ♦ పైకొని మీఱకమున్నె యింద్రియా
ర్భటి యెడవోకమున్నె నిను ♦ భక్తి భజింపరు మానవాధముల్
భటులయి శ్రీహరీ ! 89

ఉ॥ నీచుఁడు నైజదుర్మరణ ♦ నిర్ణయవేళను సన్నిపాతియై
లేచు భ్రమించుఁ దృళ్లిపడు ♦ లీలఁగఁ బాడును నాలుబిల్లలన్
జూచుచు నేర్పుఁగాని గతిఁ ♦ జొప్పడఁ జూడఁడు నీదునామమున్
వాచవి శ్రీహరీ ! 90

ఉ॥ కంతులతాంతబాణములు ♦ గాడినమాత్రిన నైపలేక నై
యింతుల చెంతఁజేరి భ్రమి ♦ యించి రమింపుచుఁ గాలమీడ్చె దు
ర్దాంతకృతాంతకుంతపరి ♦ దారితుఁడై తనుధారి కుందుఁ జెన్
వంతల శ్రీహరీ ! 91

ఉ॥ మాయు లసత్యవాదు లప ♦ మార్గచరుల్ పరవంచకుల్ ఖలుల్
కాయజపాశబద్ధులై పి ♦ కంపితచిత్తులు నీదుపాదముల్
ధ్యాయములంచు నెన్నఁడు మ ♦ దిం దలపోయరు వారు పాపముల్
బాయరు శ్రీహరీ ! 92

చ॥ ఘటముల నుండు దీపకళి ♦ కల్వడె గాఢతమోనుషంగులై
పటుతరనైజభావపర ♦ భావమెఱుంగక పూర్వకర్మలం
పటమును బట్టి చేతనులు ♦ భంగము నొంది తరింపలే రదె
ప్పటికిని శ్రీహరీ ! 93

చ॥ కాయము దుఃఖభాజనము ♦ కాంచిన దుష్క్రిమిసంకులంబు మై
గాయమునొంద నెత్తురులు ♦ గాఱును రోగసమాకులం బహో !
హేయ మలాదికప్రచుర ♦ మిందున రోయక గాని పాపముల్
బాయరు శ్రీహరీ ! 94

చ॥ క్షణమున నూపురుల్ వెడలఁ ♦ గా విడఁదీయును బాపిమిత్తి జీ
వున కెడమైన యంత చెడి ♦ పోవును నిల్చిన తోలుతిత్తి యి
త్తను వనలాప్తదగ్ధమగు ♦ దాన బుధుం డిది నమ్మకుండు పా
వనగుణ శ్రీహరీ ! 95

అక్కటా! దిక్కుమాలిన తు ♦ పాకలిబిడ్డల ప్రైతిమయ్య యీ
ఫక్కిని శ్రీహరీ! 82

అనయము మానాదికర్మవశుఁ ♦ డౌచు నవిద్యను హేయమైన యీ
తనువు ధరించి యింద్రియవి ♦ తానముఖంబున గ్రామ్యభోగముల్
గొనుచు లభింపకున్నపుడు ♦ గుందుచు నుండిన దేహి యెట్లు పా
వనుఁడగు శ్రీహరీ! 83

చ॥ నిగురున నుండు నిప్పగతి ♦ నీరధరంబుల వెన్క నుండు న
బ్జగముల విందుచందము స్వ ♦ శక్తిఁ గనంబడ నీనిమాయలోఁ
దగిలి వివేకహీనుఁడయి ♦ దాఁటఁగఁ లేఁడు భవాబ్ధి జీవుఁ డే
పగిదిని శ్రీహరీ! 84

చ॥ జ్వరజఠరాగ్నిమాంద్యగురు ♦ వాత భగంధరశూల ముఖ్య దు
ర్భరఘనరోగగేహములు ♦ పాపపు దేహము లస్థిరంబు లీ
వరుస నెఱింగి నీదు పద ♦ పద్మములన్ భజియించి ముక్తి కా
పరఁగరు శ్రీహరీ! 85

చ॥ కలికిని జూచు కన్నులవి ♦ కన్నులుగా ఘనకామవశ్యతన్
చెలిదయకై ప్రణామమునుఁ జేయు శిరంబదియే శిరంబుగాఁ
దలఁపుచు స్వప్నమందయినఁ ♦ దల్పరు నిన్నెటు లల్లవారి కా
వలగతి శ్రీహరీ! 86

ఉ॥ తొమ్మిదిరంధ్రములలుగు ♦ దుర్గ, తదంతరమందు ముష్కరప్రియుల్
గ్రమ్మగ నొప్పుజెఱ్ఱ, చెడు ♦ కాలున కీయది మూడ గుఱ్ఱ, సౌ
ఖ్య మ్మెప్పుడైన రిత్త, యది ♦ కావున దేహము నమ్మియుంటయే
వమ్మురా శ్రీహరీ! 87

చ॥ క్రిములు చెలంగు, కుంటగ ♦ దుకిన్నిషరాసులు గల్గు పెంట, మూ
త్రము మొదలైన దుష్టజల ♦ ధారలకిల్లను బెద్దబంట, దే
హము గన నాపురుష్ పడిచి ♦ హా పడిపోవును నిప్పుకుంటఁ, బా
పమథన! శ్రీహరీ! 88

చ॥ ప్రతియుగమందుఁ దప్పక ధ ♦ రాతలమం దుదయించి సాధుసం
తతికి విరోధులైన ఘన ♦ దానవు లాదిగఁ గల్గు దుష్టులన్
వెతకి వధించి సాధులను ♦ ధర్మిని బ్రోచుచు నుంటవే భవ
ద్వ్రతమఁట శ్రీహరీ! 76

చ॥ తుద మొదలంచు లేక యుయు ♦ దుంబరవృక్షమునన్ ఫలావళుల్
గుదిగొని వెల్గుమన్న క్రియఁ ♦ గోటులు పద్మభవాండభాండముల్
నసలుక నీదుమై వెలయు ♦ వర్ణనచేయఁగ నాతరంబె సా
పదమున శ్రీహరీ! 77

ఉ॥ ప్రాకృతమీనకచ్ఛపవ ♦ రాహనృకేసరిముఖ్యరూపముల్
స్వీకరణం బొనర్చుటది ♦ చిహ్నములోని నిజేచ్ఛగాక యా
ప్రాకృతమంగళాకృతివి ♦ పైకొనఁజేర దరిద్య నిన్ను శో
భాకర శ్రీహరీ! 78

ఉ॥ భాగుణిఁ దీర్థయాత్రలును ♦ దానతపోవ్రతధర్మమార్గసం
భారము లాదిగల్గు కడు ♦ సత్క్రియ లూనియు దేవ! నీదు ని
ష్కారణజాయమానకృప ♦ చాలకయున్నఁ దరించువారె? యె
వ్వారును శ్రీహరీ! 79

ఉ॥ నే నిది నాది యంచనక ♦ "నీవు చరాచరరూపశోభియై
నానిఖిలప్రపంచమున ♦ కీశుఁడ, వియ్యది నీది, యీశ్వరా!
దీనునిఁ బ్రోవు దాసుఁడ ని ♦ దే" యనఁ దప్పక బ్రోచెదో కదా
వానిని శ్రీహరీ॥ 80

ఉ॥ కన్నులఁ జూడఁజూడఁగ జ ♦ గాన చరాచరవస్తుజాలముల్
సన్నగ బుట్టి వృద్ధిగొని ♦ చచ్చెడు నైఖరిఁ జూచియుం దమ
చ్ఛన్నత నస్థిరంబులని ♦ చక్కఁగ నిన్ భజియింపరయ్యె సం
పన్నత శ్రీహరీ! 81

ఉ॥ ఎక్కడఁ జూడ రోగములె ♦ యెక్కడ విన్నను నేడ్పు మొఱ్ఱలే
యెక్కడఁ జూడఁ బాడుపను ♦ లే యెటవిన్న నసత్యవాదమే;

చ|| కలియుగమందు నీస్మరణ ♦ కన్న మహోన్నతముం దరింప భూ
స్థలి నిమఱొక్క సాధన మ ♦ సాధన మాటను సంతతంబు నీ
కలితపదాంబుజంబు లెదఁ ♦ గట్టి స్మరించిన వేగమబ్బు ని
వ్వలగతి శ్రీహరీ ! 103

ఉ|| శైరవిశంకరాభరణ ♦ శౌళివరాళివసంతభూరిసా
వేరు లతాణమోహనప ♦ విచిత్రము లింకను గల్గురాగముల్
చేరిచి నిన్నుఁ గీర్తనము ♦ చేసినఁ దప్పక ముక్తిఁ గౌదు గ
వ్వారిగ శ్రీహరీ! 104

చ|| అహాగహా హహా భళా యన స ♦ మర్పణ చేయ రచించినాఁడ ని
మ్మహితసువర్ణచారుదళ ♦ మంజునవోత్పలచంపకంబు లి
యిహపరసౌఖ్యజంబు లెదఁ ♦ గట్టి స్మరించిన వేగమబ్బు ని
వ్వలగతి శ్రీహరీ ! 105

చ|| రజిలకు బ్రాసమందును వి ♦ రామము నందును మైత్రిఁ గల్పితిన్
మతియును గొన్ని గ్రామ్యము ల ♦ మర్చితి నీశతకంబునందు బం
ధురగమగు భక్తిపద్ధతిని ♦ దోసములంచుఁ దలంపఁ బోక ను
స్థిరమతిఁ గొందరు మానవులు దీని ♦ పఠింతురు గాక భక్తిత
త్పరులయి శ్రీహరీ! 106

ఉ|| మంగళ మోరమేశ ! నిగ ♦ మత్రయవేద్యగుణప్రకాశ ! స
న్మంగళ మోగిరీశ! పర ♦ మాద్భుతమోహనసన్నివేశ!, నా
మంగళమియ్యదే గొనుమ ♦ మానససేవ్య ! వైకుంఠమందిర
ప్రాంగణ శ్రీహరీ! 107

చ|| తనయుఁడ నప్పలార్యునకుఁ ♦ దద్గుణసతీమణి నర్సమాంబ కే
మనుమఁడ వేంకటార్యునకు, ♦ మానితకాశ్యపగోత్రజాతుఁడన్
వినుమిటు చిల్కమర్తికుల ♦ విస్తృత వేంకటరామదేశిక
ప్రణుతుఁడ శ్రీహరీ! 108

సంపూర్ణము.

శ్రీ హరి లీలక్షణము

SL No. 458

13419